# నవ్వితే నవ్వండి!



- సేకరణ : వాసంతి మాఘుపు.

## వ్యసనాన్ని పోగొట్టినందుకు ధన్యవాదములు!

**వైద్యుని సంప్రదించిన వ్యక్తి**: డాక్టర్! జూదంలో మునిగితేలుతుండే నన్ను - ఆ వ్యసనానికి దూరం చేసిన మీకు ధన్యవాదములు. మీరు మహత్కార్యము చేసారు!

**మానసిక వైద్యుడు** : మరేం పరవాలేదు. అది నా వృత్తి. ఇదిగో నీవు చెల్లించవలసిన సొమ్ము వివరాలు.

**వైద్యుని సంప్రదించిన వ్యక్తి**: నేను ఇప్పుడు ఈ నాణెమును ఎగురవేస్తున్నాను. రెండింతలా? లేదా మాఫీనా? చెప్పండి.

**మానసిక వైద్యుడు** : ???☹

## రంధ్రములు!

గోల్ఫ్ ఆటను ఆడడం ఇష్టపడే ఒక దంతవైద్యుడు తన గోల్ఫ్ సంచి భుజానికి తగిలించుకొని, తన కార్యాలయమును మూసివేసి వెళ్ళబోతున్న సమయములో దూరశ్రవణయంత్రం (ఫోన్) మోగింది.

**ఫోన్‌లో వ్యక్తి**: డాక్టరుగారూ! నాకు భరించలేనంత పంటినొప్పి ఉంది. ఇంకొక అరగంటలో మీ ఆఫీసులో మిమ్ములను కలవవచ్చా?

**దంతవైద్యుడు**: క్షమించండి. నాకు ఈ రోజు తీరికలేదు. ఈ మధ్యాహ్నం నేను 18 రంధ్రములను పూరించాలి.

## వంటమనిషి!

జయ తన భర్త తనకు వంటచేయడంలో సహాయం చెయ్యడంలేదని కాస్తంత చిరాకుగా ఉంది. తన ఇంట్లో జరగబోయే విందుకు తను చాలా కష్టబడి పనిచేస్తున్నాననే భావన కలిగింది.

**జయ** : (గట్టిగా అరుస్తూ!) వివేక్, ఈ ఇంట్లో వంట చేయడానికి నీవు కుదుర్చుకున్న పని మనిషినేమోనని ఎవరైనా అనుకుంటారు.

**వివేక్** : (నెమ్మదిగా) నువ్వేమీ కంగారుపడకు! వాళ్ళు అలా అనుకోరులే. ముఖ్యముగా వారు తిన్న తరువాత!

**జయ** : ?!#$☹

## గుఱ్ఱపునాడా (Horseshoe)!

మొదటివ్యక్తి: నాకు ఒక గుఱ్ఱపునాడా (Horseshoe) దొరికింది. అది అదృష్టమట కదా!

రెండవవ్యక్తి : నీకు అది అదృష్టము కావచ్చు, కాని పాపం! ఆ గుఱ్ఱం దాని మేజోళ్ళ (socks) తో తిరుగుతుంటుంది కదా!

మొదటివ్యక్తి: ?!#%☹

### మిలియన్ డాలర్ల పేదవాడు!

**మీనా**: నీకు మిలియన్ డాలర్లు దొరికితే ఏమిచేస్తావు?

**లీనా**: డబ్బుపోగొట్టుకున్నవాడు పేదవాడైతే, ఆ డబ్బు అతనికే ఇచ్చేస్తాను.

**మీనా**:☹

### ఈత - మేజోళ్ళు

**సందర్శకుడు**: నీవెప్పుడూ మేజోళ్ళు వేసుకునే ఈదుతావా?

**ఈత నేర్చుకుంటున్న వ్యక్తి**: లేదు, లేదు. నీళ్ళు చల్లగా ఉన్నప్పుడు మాత్రమే వేసుకుంటాను.

**సందర్శకుడు**: ☹

### భద్రతే ప్రధానము

**రక్షకభటుడు**: అయ్యా! ఎలా ఉన్నారు? కుశలమేనా? ఇంత వెలుతురున్న ఈ రోజు, రద్దీ ఎక్కువగా లేకపోయినా, మీరు ఆ వ్యక్తిని ఢీకొట్టడానికి గల కారణం ఏమిటి?

**చోదకుడు** : అయ్యా! 'భద్రతే ప్రధానము' అన్న సూచన చదువుతున్న నాకు, ఆ వ్యక్తి కనిపించలేదు.

**రక్షకభటుడు** : ☹

### మేదావి - విలేకరి

ఒక వ్యక్తికి జనులలో గుర్తింపు కలగాలని చాలా కోరిక. దాని కొఱకు అతడు అందరికీ తెలిసే విధముగా విరాళములివ్వడం, అన్నదానములు, వస్త్రదానములు నిర్వహించడం, స్కూలు పిల్లలకు కావలసిన పుస్తకములు అందజేయడం చేసేవాడు. తనకు తానుగా ధనమును వెచ్చించి, పేరున్న సంస్థలద్వారా సన్మానములు చేయించుకొనేవాడు. ఈ విషయములన్నీ పత్రికలలో ప్రచురించబడడం అతనికి ముఖ్యం. ఎట్టకేలకు అతని కృషి ఫలించింది. అతని గురించి, అతని సేవా కార్యక్రమాల గురించి పత్రికలలో మారుమోగిపోయింది. ఒక విలేకరి ప్రచురించిన ఇంటర్వ్యూ క్రింద గమనించండి.

...

**విలేకరి** : ... మీరు మీ సేవాకార్యక్రమములద్వారా ఎంతోమందిని ప్రభావితులను చేసారు. ఈ శతాబ్దికి మహా మేదావిగా మిమ్ములను గుర్తిస్తే మీరు ఎలా భావిస్తారు.

**మేదావి** : (ఉబ్బితబ్బిబ్బౌతూ!) నాకు అలాంటి అసాధారణమైన గుర్తింపువస్తే, ఈ జీవితంలో అంతకంటె సాధించేది ఏముంటుంది? ...

**విలేకరి** : మా కేంద్రం తరపున, శ్రోతల తరపున మీకు ధన్యవాదములు.

మరుసటి దినము వార్తాపత్రికలో పతాకశీర్షికలో తనగురించి వచ్చిన వార్తను చదివి మురిసిపోయాడా మేదావి.

***గమనించారా? మేధావి అంటే మేధస్సును కలిగినవాడు అని అర్థం. అదే మేదావి అంటే? క్రొవ్వు అధికముగా కలిగినవాడని అర్థం.*** *

*ఈసారికి ఇంతే! మళ్ళీ వచ్చే సంచికలో మరికొన్ని!!*